ప్రజాశక్తి

శుక్రవారం 15 సెప్టెంబర్ 2023 పేజీలు 8

విజయనగరం

పార్వతీపురం మన్యం

నేడు వైద్య కళాశాల ప్రారంభం

హాజరుకానున్న సిఎం జగన్

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

రాష్ట్రంలో నెలకొల్పిన ఐదు మెడికల్ కళాశాలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించనున్నారు. విజయనగరం కళాశాలను నేరుగాను, మిగతా నాలుగు కళాశాలలను అక్కడి నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో 17కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం విధితమే. వీటిలో విజయనగరం, ఏలూరు, నద్యాల, మచిలీపట్నం, రాజమండ్రి మెడికల్ కళాశాల్లో ఈ ఏడాది మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ కోర్సులకు గత నెలలో అడ్మిషన్లు నిర్వహించారు. విజయనగరం మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఇక్కడి నుంచి మిగిలిన నాలుగు కాలేజీలను ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సిఎం జగన్ శుక్రవారం విజయనగరం రానున్నారు. వైద్యరంగానికి రూ.16వేల కోట్లు కేటాయించగా, మెడికల్ కళాశాలల నిర్మాణానికే రూ.8,480కోట్లు కేటాయించినట్టు ఇటీవల వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే నేడు ప్రారంభించ

సిద్ధమైన మెడికల్ కళాశాల

బోతున్న కళాశాలలు ఏర్పాటయ్యాయి. వచ్చే ఏడాది పులివెందుల, పాడేరు, ఆదోని కళాశాలలు, ఆ తర్వాత సంవత్సరంలో మిగిలిన తొమ్మిది కాలేజీలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం (మిగతా..3లో)

అవసరం లేని బైపాస్‌ను రద్దు చేయాలని

నిర్వాసిత రైతుల ధర్నా

ధర్నా చేస్తున్న నిర్వాసిత రైతులు

విజయనగరం టౌన్ : అవసరంలేని బైపాస్ రోడ్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన గురువారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద పెందుర్తి, బొడ్డవర 516 జాతీయరహదారి నిర్వాసిత రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా హైవే పోరాట కమిటీ కన్వీనర్ చల్లా జగన్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి రాంబాబు మాట్లాడుతూ రైతుల అభిప్రాయం (మిగతా..3లో)

రైతులందరికీ సకాలంలో ఎరువులు

జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం

రైతులందరికీ అన్ని రకాల ఎరువులు సకాలం లో అందేలా చూడాలని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఎఎబి చైర్మన్ వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ అన్ని కాంప్లెక్స్ ఎరువులు ఆర్‌బికెలలో అందు బాటులో ఉంచాలని, ధరల నియంత్రణకు టాస్క్ ఫోర్సు కమిటీలను వేసి నిఘా పెట్టాలని వ్యవసాయ శాఖ జెడికి సూచించారు. ఎరువులన్ని ఆర్‌బికెలోని కియోస్కో ద్వారానే పంపిణీ చేయాలనీ, అప్పుడు (మిగతా..3లో)

సిఎం జగన్‌కు పోస్టుకార్డులు పంపిస్తున్న సిహెచ్‌ఒలు

సిహెచ్‌ఒల పోరుబాట

వేతనాలు పెంచాలని సిఎంకు పోస్టుకార్డులు

ప్రజాశక్తి-దత్తిరాజేరు

గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలు అందించడంలో కీలకంగా వ్యవహరిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల (సిహెచ్‌ఒ) పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం అమలు చేసే ప్రతి వైద్య కార్యక్రమానికీ వీరి సేవలను ఉపయోగించుకుంటున్న సర్కారు.. ఐదేళ్ల నుంచి వారి జీతాలు పెంచడంలో అలసత్వం ప్రదర్శిస్తోంది. దీంతో (మిగతా..3లో)



పంచాయతీలు అభివృద్ధి బాటలో నడవాలి

ఎమ్మెల్యే శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కొత్తవలస

నియోజకవర్గంలోని పంచాయతీలన్నీ అభివృద్ధి బాటలో నడవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ పద్మజ ఆధ్వర్యాన అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో గత నాలుగేళ్లలో చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై సమీక్షించారు. విభాగాల వారీగా ఏం అభివృద్ధి జరిగింది, ఇంకా ఏం చేయాలి? అనే అంశాలపై చర్చించారు. ప్రధానంగా హౌసింగ్, ఆర్అండ్‌బి, విద్యుత్తు, పంచాయతీరాజ్, నాడు-నేడు, మండల పరిషత్తు విభాగాల వారీగా చర్చించారు. అధికారులు ఒక అడుగు ముందుకేసి, అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. సంబంధిత బిల్లులు కూడా త్వరగా పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో శృంగవరపుకోట, వేపాడ, లక్కవరపుకోట, జామి మండలాల ఎంపిడిఒలు, అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

చవితి వేడుకలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-తెర్లాం

మండలంలో వినాయక చవితి ఉత్సవాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ ఆర్.రమేష్ తెలిపారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. నిమజ్జనం చేసే ప్రాంతాల్లో కమిటీ సభ్యులే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జెఎఎస్‌ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-తెర్లాం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ ఎస్.రామకృష్ణ, సిడిపిఒ కె.రాజ్యలక్ష్మి కోరారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఐసిడిఎస్, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సురక్ష బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఉషారాణి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ రామకృష్ణ సమీక్షించారు. బయోమెట్రిక్ హాజరు, రైతుభరోసా, వెల్నెస్ కేంద్రాల విద్యుత్తు బిల్లులు, జగనన్న ఆరోగ్య సురక్ష, లైబ్రరీ సెస్, తాగునీరు, తదితర అంశాలపై సమీక్షించారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పక్కాగా చేపట్టాలని ఆయన సూచించారు. వాలంటీర్ల బయోమెట్రిక్ సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ద్రవజీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న ఎఒ శిరీష

భీమవరంలో పొలంబడి

ప్రజాశక్తి-బాడంగి

మండలంలోని భీమవరంలో డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని ఎఒ కె.శిరీష ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వరి పంటను ఆశించే మొదటి దఫా చీడ పీడల యాజమాన్యం గురించి రైతులకు ఎఒ అవగాహన కల్పించారు. రైతు లచ్చుపతుల బలరాం పొలంలో ద్రవ జీవామృతం తయారీని ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు. అనంతరం ఇ-పంట నమోదును ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో విఎఎ రాంబాబు పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-బొబ్బిలి

మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలో పేదలకు నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బి.సంతోష్, ఎల్.వాసుదేవరావు పాల్గొన్నారు.

కొనసాగుతోన్న టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

జిల్లాలో జరుగనున్న సిఎం పర్యటనను ప్రజలంతా బహిష్కరించాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రెండోరోజు రిలే నిరాహారదీక్షను టిడిపి జిల్లా కార్యాలయం అశోక్‌బంగ్లా వద్ద చేపట్టారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, నగర అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీప్రసాద్ మాట్లాడారు. చంద్రబాబు విడుదలైన వరకు నిరసనలు కొనసాగుతాయన్నారు. ప్రశాంతంగా ఆందోళనలు చేస్తున్న తమను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. మెడికల్ కళాశాల ప్రారంభానికి వస్తున్న ముఖ్యమంత్రిని పక్కనే ఉన్న ద్వారంపూడి, గుంకలాం,కొండకరకాం దగ్గర ప్రజలు అడ్డుకుంటారని తెలిపారు. కారిక్రమంలో నగర కార్యదర్శి బంగారు బాబు, టిడిపి మండల అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలి నాయుడు, విజ్జపు ప్రసాద్, శ్రీనివాసరావు,ఎ.ఎ.రాజు,కర్రోతు నర్సింగరావు, కంది మురళీ నాయుడు, కనకల మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు. **బొబ్బిలి** పట్టణంలో గురువారం తెలుగు మహిళలు చేపట్టిన సామూహిక నిరాహార దీక్షను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయన ప్రారంభించారు. చంద్రబాబుకు బెయిల్ రావాలని పట్టణంలోని మసీదులో ముస్లిం పెద్దలతో కలిసి బేబినాయన ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జాఫర్ పాల్గొన్నారు. **శృంగవరపుకోట** పట్టణంలోని ఆకులడిపో వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ, ధారగంగమ్మ ఫంక్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నిరాహార దీక్షలు చేపట్టారు. **నెల్లిమర్ల** పట్టణంలో రెండో రోజు టిడిపి దీక్షలు కొనసాగాయి. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజు, సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్‌రావు, మహంతి చిన్నం నాయుడు, సువ్వాడ వనజాక్షి, గేదెల రాజారావు, నాయకులు పోతల రాజప్పన్న, లెంక అప్పల నాయుడు, బైరెడ్డి లీలావతి, లెంక హైమవతి పాల్గొన్నారు. **చీపురుపల్లి** మండల కేంద్రంలో టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం కొనసాగాయి. గరివిడి మండలానికి చెందిన నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున 'బాబుతో నేను' కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబుకు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గరివిడి మండల నాయకులు పైల బలరాం, సారేపాక సురేష్ బాబు, ముల్లు రమణ, మహంతి రమణమూర్తి, మన్నేపూరి సూర్యనారాయణ, పిల్ల అప్పారావు, కుమిలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బొబ్బిలిలో దీక్షలు చేపడుతున్న తెలుగు మహిళలు



నెల్లిమర్లలో దీక్షలు చేపడుతున్న టిడిపి నాయకులు

పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యం

ఎమ్మెల్యే శంబంగి

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్

పరిశుభ్రమైన గ్రామాలే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చెత్త సేకరణకు బుట్టలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, వేణుగోపాలనాయుడు, ఎంపిడిఒ రవికుమార్, ఇఒపిఆర్‌డి అల్లు భాస్కరరావు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత

రామభద్రపురం : ప్రతి ఇంటా పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు కోరారు. స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మంజూరైన సుమారు 8 వేల తడి, పొడి చెత్త బుట్టలు పంపిణీ చేసేందుకు గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా వేసి గ్రీన్ అంబాసిడర్లకు అందించాలన్నారు. గ్రామాలు శుభ్రంగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తొలుత రామభద్రపురం మేజర్ పంచాయతీ సిబ్బందికి చెత్త బుట్టలు అందజేసి, ఇంటింటా సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. అనంతరం బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను జెసి రాజు ద్వారా ఎంపిపి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమామణి, తదితరులు పాల్గొన్నారు.

చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

శ్రీ చైతన్య పాఠశాలలో వివిధ వేషధారణల్లో చిన్నారులు

ఘనంగా హిందీ దివస్

జిల్లాలోని పలు పాఠశాలల్లో గురువారం హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. హిందీ దివస్ సందర్భంగా హిందీ అక్షరమాలలో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.

సీతంపేట, రామభద్రపురం... హిందీ అక్షరమాల ఆకారంలో విద్యార్థులు

విజయనగరంకోట.. హిందీ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు ; వేపాడ.. విద్యార్థినుల సాంస్కృతిక నృత్య ప్రదర్శన

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కొత్తవలస

విద్యార్థుల్లో మానసిక వికాసం పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన అండర్-14, 17 ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, జెడ్‌పిటిసి నెక్కల శ్రీదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, ఎంఇఒలు జి.శ్రీదేవి, బండారు శ్రీనివాసరావు, మండల కోఆర్డినేటర్ ఎం.పాప, హెచ్‌ఎం ఈశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

ఇది చారిత్రాత్మక ఘట్టం

మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-విజయనగరం

రాష్ట్రంలో ఒకేసారి ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభిస్తుండటం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ముందుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్న మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాన్ని, శిలా ఫలకాన్ని పరిశీలించారు. స్కిల్ ల్యాబ్, భయోకెమిస్ట్రీ ల్యాబ్, హిస్టాలజీ ల్యాబ్, లెక్చర్ హాల్స్ సందర్శించి, పలు మార్పులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ం తమ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టి, వాటికే అధిక ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు. టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ఒకేసారి 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాన్ని తలపెట్టిందని చెప్పారు. వీటిలో ప్రస్తుతం ఐదు కళాశాలను ప్రారంభిస్తున్నామని, వచ్చే ఏడాది మరో 5, ఆ మరుసటి ఏడాది మిగిలిన ఏడింటిని పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించామని తెలిపారు.ఈ ఐదు వైద్య కళాశాలల్లో ఇప్పటికే ప్రవేశాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, డిసిఎంఎస్ చైర్మర్సన్ డాక్టర్ అవనాపు భావన, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబు, ఎపిఎంఎస్ఐడిసి ఎమ్‌డి మురళీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు

ఏర్పాట్లను పరిశీలించిన కృష్ణబాబు

వైద్య కళాశాలలో ఏర్పాట్లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి. కృష్ణబాబు పరిశీలించారు. ముఖ్యమంత్రి వచ్చిన సమయంలో ఏ విధంగా స్పందించాలో ఎలాంటి విషయాలను వివరించాలో స్కిల్, హిస్టాలజీ ల్యాబ్ ఇన్‌ఛార్జిలు, సాంకేతిక సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రి విద్యార్థులతో సమావేశం కానున్న లెక్చర్ హాలును పరిశీలించారు. ఎల్ఇడి స్క్రీన్లు, లైవ్ టెలీకాస్టింగ్, సభా వేదిక ఏర్పాట్లను చూసి తగిన సూచనలు చేశారు. విద్యార్థులందరూ లెక్చర్ హాలు-1లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. ముఖ్యమంత్రితో నేరుగా మాట్లాడనున్న విద్యార్థులను ముందు వరుసలో కూర్చోబెట్టాలని చెప్పారు. ఆయనతో పాటు కలెక్టర్, జెసి, ఆర్‌డిఒ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, డిఎంహెచ్ఒ భాస్కరరావు తదితరులు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి-బొబ్బిలి

పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముగ్గురు యువకులలో రాయి జోసెఫ్ విజయనగరం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. గాయపడిన మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. మృతుడి తండ్రి శ్రీను ట్యాక్సీ డ్రైవర్ గా పని చేయగా తల్లి లక్ష్మీ గృహిణి. కుమారుడు మరణించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి- డెంకాడ

మండలంలోని పేడాడ పంచాయతీ పరిధిలోని ఆర్ తమ్మాపురం గ్రామానికి చెందిన జాడ బంగారయ్య (62) చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. అనారోగ్యం కారణంగా మానస్థాపంతో బంగారయ్య ఈ నెల 12న గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నం చేశాడు. కుటుంబ సభ్యులు గుర్తించి విజయనగరంలో ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి నలుగురు పిల్లలున్నారు. ఇందులో ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిఎం పర్యటన ఇలా..

- 10.30 గంటలకు విశాఖ నుంచి హెలీకాప్టర్‌లో జెఎన్‌టియు వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు
- 10.30నుంచి 10.40 వరకు హెలీప్యాడ్ వద్దే పలువురి నుంచి వినతులు స్వీకరిస్తారు.
- 10.45కు మెడికల్ కళాశాల వద్ద వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు
- 10.55కు ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రారంభిస్తారు
- 11గంటలకు ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తారు
- 11.10 నుంచి 11.20వరకు స్కిల్ ల్యాబ్, బయో కెమిస్ట్రీ ల్యాబ్‌ను సందర్శిస్తారు.
- 11.50కు రాజమండ్రి, ఏలూరు, మచిలీ పట్నం, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలను వర్చువల్ పద్ధతితో ఇక్కడి నుంచి ప్రారంభిస్తారు
- 11.55 నుంచి 12.20 వరకు మెడికల్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతారు
- 12.20 నుంచి 12.40 వరకు ముఖ్యమంత్రి ప్రసంగం
- 12.50కు అక్కడి నుంచి తిరుగు ప్రయాణం

దత్తపుత్రుడని నిరూపించుకున్నారు

వైసిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడు పవన్ కల్యాణ అని నిరూపించుకున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కలిసి పోటీ చేస్తాయి అని చెప్పడం ఊహించిన పరిణామమేనని అన్నారు. కేవలం జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని ఉద్దేశం తప్ప పవన్ కళ్యాణ్ కు స్పష్టమైన రాజకీయ జెండా ఎజెండాలు ఏమీ లేవని అన్నారు. చంద్రబాబు అరెస్టు అయినందుకు సొంత పుత్రుడు లోకేష్ కన్నా దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఎక్కువ బాధ పడుతున్నారని తెలిపారు. జనసేన కార్యకర్తలు అందరూ అప్రమత్తంగా ఉండాలని వారందరినీ టిడిపికి అమ్మేస్తున్నారని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

నిర్వాసిత రైతుల ధర్నా

తీసుకోకుండా, గ్రామసభలో నిర్వహించకుండా పచ్చటి పంట పొలాల్లో రాళ్లు పాతడం , నోటిఫికేషన్ జారీ చేయడం దుర్మార్గమని అన్నారు. , వెంటనే నోటిఫికేషన్ రద్దుచేసి గ్రామ సభలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే గ్రీన్ ఫీల్డ్ ఇతర హైవేలు ఉన్నందున పెందుర్తి- బొడ్డవర హైవే వెడల్పు తగ్గించాలన్నారు. కొత్తవలస, ఎస్.కోట ఏరియాలో సుమారు 23 కిలోమీటర్ల బైపాస్ పేరుతో మళ్లీ కొత్తగా భూమి తీసుకోవడం రైతులకు అన్యాయం చేయడమేనని అన్నారు. అవసరం లేని బైపాస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో బహిరంగ మార్కెట్లో ఉన్న ధరకు అదనంగా రెండు రెట్లు కలిపి ఇవ్వాలన్నారు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు , చిరు వ్యాపారులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఆదుకోవాలన్నారు. ధర్నాలో హైవే నిర్వాసితుల పోరాట కమిటీ కో కన్వీనర్ గొంప కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు, నిమ్మలపాలెం సర్పంచ్ కె శ్రీనివాసరావు, కర్రి శ్రీను, సిరసపల్లి వెంకటరమణ, కొర్రాయి సూర్య దేవుడు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

రైతులందరికీ సకాలంలో ఎరువులు

మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ వస్తుందని అన్నారు. మండలాల వారీగా ఎక్కడెక్కడ ఎరువుల కొరత ఉందో గుర్తించి వెంటనే ఇండెంట్ పెట్టాలని సూచించారు. ఈ క్రాప్ బుకింగ్ వేగంగా జరగాలన్నారు. ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని జెడి తారకరామా రావు తెలిపారు. నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడుతూ ఏయే జలాశయం లో ఎంతెంత నీటి నిల్వలు ఉన్నాయని ప్రశ్నించారు. ధాన్యం సేకరణ సన్నద్ధత పై పౌర సరఫరాల జిల్లా మేనేజర్‌ను ప్రశ్నించారు. గత నిబంధనలే వర్తిస్తాయని, కొత్త గా ఈ ఏడాది రైతుల బయో మెట్రిక్ కూడా తీసుకోవలసి ఉందని ఉత్తర్వులు అందాయని మీనా కుమారి తెలిపారు. గత ఏడాది సేకరణ కు సంబంధించి బకాయిలు రూ.2.5 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని, వీటితో జీతాలు చెల్లిస్తామని వివరించారు. ముందుగా సొసైటీ లలో చెల్లించని వారికే చెల్లించాలని చైర్మన్ సూచించారు. ఎపిఎంఐపి ద్వారా 5 ఎకరాల లోపు ఉన్న ఆయిల్ పామ్ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కోసం 90 శాతం సబ్సిడీ పై అందించనున్నట్లు ఆ శాఖ పీడీ లక్ష్మీనారాయణ తెలిపారు. సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి, జెసి మయూర్ అశోక్, ఎమ్‌పి బెల్లాన చంద్ర శేఖర్, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు సభ్యులు బొత్స అప్పలనరసయ్య, కంబాల జోగులు, శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కొత్తవలస : మండలంలోని ముషిడాం గ్రామ సమీపాన నీలగిరి తోటలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. దేవరపల్లి, కొత్తవలస రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ నీలగిరి తోట వద్ద రెవెన్యూ సిబ్బంది, కూలీలతో కలిసి రీ సర్వే చేస్తుండగా, పక్కనే కల్వర్టు కింద గొట్టాంలో మృతదేహం కూలీలకు కనిపించింది. వెంటనే వీఆర్ఒకు సమాచారం ఇచ్చారు. మృతదేహం గుర్తు పట్టలేనివిధంగా ఉండడంతో వివరాలు తెలియరాలేదు.

నేడు వైద్య కళాశాల ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో వున్న 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 2,185 సీట్లు ఉండగా కొత్తగా ఏర్పాటైన ఐదు మెడికల్ కాలేజీల్లో 150 చొప్పున మొత్తం 750 సీట్లు అదనంగా అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం చెబుతోంది.

ఎంబిబిఎస్ మొదటి సంవత్సరానికి 150సీట్లు కూడా మంజూరయ్యాయి. జులై 15నుంచి కౌన్సిలింగ్ చేపట్టగా, విజయనగరంలో 114 సీట్లు భర్తీ అయినట్లు సమాచారం. కళాశాల ఏర్పాటుతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడినవారెందరో వైద్య వృత్తి చదుకునేందుకు అవకాశం దొరుకుతుందని ఎంతో ఆశపడ్డారు. కానీ, కొత్త వైద్య కళాశాలల్లో 50శాతం సీట్లు విక్రయానికి పెడుతూ వైద్యారోగ్యశాఖ 107, 108 జీవోలు విడుదల చేయడంతో సామాన్యుల ఆశలపై నీళ్లు జల్లినట్టుగా అయ్యింది. ఈ ఉత్తర్వుల ప్రకారం మెడికల్ కాలేజీకి కేటాయించిన 150సీట్లలో 15శాతం సీట్లను ఆలిండియా కోటాలో కేటాయిస్తారు. మిగిలిన సీట్లలో 128 లేదా 129 సీట్లలో 50శాతం సీట్లు మాత్రమే ప్రభుత్వ కోటా కింద కేటాయిస్తారు. మిగతా 50శాతంలో 35శాతం సెల్ఫ్‌ఫైనాన్స్ కింద, 15శాతం ఎన్ఆర్ఐ కోటా కింద కేటాయిస్తారు. దీన్నిబట్టి ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారికి 64 లేదా 65సీట్లకు మించి వచ్చే అవకాశం లేదు. సెల్ఫ్ ఫైనాన్స్ కోటా సీట్లను రూ. 12లక్షలకు, ఎన్ఆర్ఐ కోటా సీట్లకు రూ.20లక్షల చొప్పున ఫీజు విధించారు. దీంతో, వైద్య వృత్తిచేయాలని కలలు కంటున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర నిరాశ వ్యక్తమౌతోంది.

విజయనగరంలో సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో రూ.500 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం జరుగుతోంది. మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థులకు అనాటమీ, హిస్టాలజీ, స్కిల్ ల్యాబులు, అవసరమైన తరగతి గదులు, ల్యాబ్స్, పరిపాలనా విభాగం, హాస్టల్ భవనం, ప్రొఫెసర్ ఛాంబర్లు వంటివి సిద్ధం చేశారు. కళాశాల మొత్తానికి 222 మంది ప్రొఫెసర్ పోస్టులు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు సుమారు 150పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయి. మిగిలిన పోస్టుల్లో కొన్ని రాష్ట్ర కేంద్రం, మరికొన్ని రీజనల్, ఇంకొన్ని కళాశాల స్థాయిలో భర్తీ చేయాల్సి వుంది.

సిహెచ్‌ఒల పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

సిహెచ్‌ఒలు పోరుబాట పట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఉత్తరాలు రాస్తూ పోస్టుకార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

మండలంలో వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల ద్వారా గ్రామస్థాయిలో సిహెచ్‌ఒలు వైద్య సేవలందిస్తున్నారు. ప్రజారోగ్యానికి సంబం ధించిన వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ సేవలతోపాటు ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, కంటివెలుగు వంటి మరిన్ని ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా గ్రామాల్లో తీసుకెళ్తున్నారు. ఇలా ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావడంలో వీరు కీలకపాత్ర పోషిస్తున్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న 175 కేడర్ల ఉద్యోగులందరికీ వేతన సవరణ చేసిన ప్రభుత్వం.. సిహెచ్‌ఒలకు రూపాయి కూడా జీతం పెంచలేదు. దీనిపై వారంతా అధికారులకు వినతులు అందజేసినా వారి నుంచి స్పందన లేదు. దీంతో సిఎం జగన్‌కు పోస్టుకార్డులు పంపిస్తున్నారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు కూడా 22 శాతం వేతనాలు పెంచాలని కోరుతున్నారు.

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.197/2022

Between:
Degala Satyamamma @ Satyanarayanamma & others ...Plaintiffs

And:
Thandrangi Venkata Satyanarayana and others ...Defendants

SUMMONS

To,
D-3: Medisetty Sravan Kumar, S/o. Appala Naidu, Salur Village & Mandal, Vizianagaram District.
D-4: Medisetty Ramya, D/o. Appala Naidu, Salur Village & Mandal, Vizianagaram District.
D-5: Medisetty Madhuri, D/o. Appala Naidu, Salur Village & Mandal, Vizianagaram District.

Please take notice that the above named plaintiffs have instituted the above suit against you and the defendants 1, 2 & 6 for partition of the plaint schedule properties into seven equal shares and allot three such shares to the plaintiffs and for other reliefs and the same stands posted to **07-11-2023** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

B.K.NAIDU, Advocate
Visakhapatnam.

BEFORE THE HON'BLE AP STATE CONSUMER DISPUTER REDRESSAL COMMISSION, KRISHNA AT VIJAYAWADA
F.A. NO. 55/2023

Between :
Authorised person Customer Assistance Centre, TATA MOTORS LIMITED, Ahuja Centre, 4th Floor, 83, Mahakali Caves Road, Andheri Mide, Andheri East, Mumbai - 400093 ... Appellant

And

Sri Chodi Nagaraju & another ... Respondents

To,
Sri Chodi Nagaraju, So Late Appala Naidu, R/o H.No. 3-30, Yeguva Veedhi, Venkampeta, Makkuva Mandal, Vizianagaram District, Respondent No.1

పై నెంబరు దావాలో ఫస్ట్ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం పై కోర్టువారు ది. 21-9-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున పై రెస్పాండెంటు పైన తెలిపిన కోర్టుకి ది. 21-9-2023 ఉదయం 10-30 గం.లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలను తెలుపుకొన గలరు. లేనిపక్షంలో మీ పరోక్షంగా కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేదీ: 21-9-2023

M.V.G.Veerabhadra Rao, V.Hemalatha, Advocates, Vijayawada.
Cell : 9573397368

గణపతి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

ప్రజాశక్తి- వంగర

మండలంలోని శ్రీహరిపురం గ్రామానికి చెందిన మజ్జి గణపతి దళిత లీడర్ (సిఆర్‌పి) తండ్రి మజ్జి చిన బొడ్డియ్య (78) బుధవారం పాముకాటుకు గురై మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి, రాజాం టిడిపి నియోజకవర్గం ఇంచార్జి కోండ్రు మురళీ గురువారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మండలంలోని పటువర్ధనం, నీలయ్యవలస, గ్రామాలలో పలువురిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వంగర మాజీ జెడ్‌పిటిసి బొత్స వాసుదేవరావు నాయుడు, పిన్నింటి మోహనరావు, లచ్చుబుక్క కృష్ణమూర్తి, నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మజ్జి గణపతి, బెజ్జిపురం రవి, బలిజిరెడ్డి శ్రీనివాసరావు, శ్రీహరిపురం సర్పంచ్ ఉత్తరావల్లి చిరంజీవి నాయుడు, రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో నూతనంగా మంజూరైన 41 పింఛన్లను గురువారం 1, 8 సచివాలయాలలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తుమ్ము నారాయణ మూర్తి, కౌన్సిలర్ కింతాడ కళావతి, కో ఆప్షన్ మెంబర్ మాత సంధ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ రేవతి, అడ్మిన్ సూర్య, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి రాజీలేని పోరాటం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

గ్రామాభివృద్ధికి రాజీలేని పోరాటం చేస్తామని జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు అన్నారు. గురువారం కొండవెలగాడలో సుమారుగా రూ.23 లక్షలు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులతో లోగిస పోతయ్య ఇంటి నుండి పిన్నింటి సాంబ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం అంచనా విలువ రూ.18 లక్షలతో వేస్తున్నట్లు తెలిపారు. జిజిపి నిధులు రూ.5లక్షలతో బిసి కాలనీలో కమ్యూనిటీ స్టేజి నిర్మాణం అంచనా విలువతో నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మొయిద అక్కోజీ, వల్లూరి రాము, రేవల్ల సింహాచలం, వల్లూరి బుచ్చన్న, మొయిద రామునాయుడు, బాలి రాములు, పీతల నారాయణ, బొంతు అప్పలస్వామి, వల్లూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుర్లలోనే సమావేశాలు పెట్టండి

ప్రజాశక్తి - గుర్ల

నెల్లిమర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తూ నెల్లిమర్ల మండలాన్ని విజయనగరం రూరల్ పరిధిలోకి, గుర్ల మండలాన్ని గరివిడి మండలాలను కలిపి గుర్ల ప్రాజెక్ట్‌గా ఏర్పాటు చేశారు. దీంతో ప్రాజెక్ట్‌కు సంభందించిన సమావేశాలు నెల్లిమర్ల ప్రాజెక్ట్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. దీంతో గరివిడి మండలం నుండి నెల్లిమర్ల వచ్చే అంగన్వాడి కార్యకర్తలకు ప్రయాణం ఇబ్బందిగా ఉందని కొంతమంది కార్యకర్తలు అంటున్నారు. ఈ విషయమై పిఒ వద్ద ప్రస్తావించగా వచ్చే నెల నుండి గుర్లలో సమావేశంలో ఏర్పాటు చేస్తామని అప్పటిలోగా బిల్డింగ్ కూడా అందుబాటులోకి వస్తుందని అన్నారు. తప్పనిసరి పరిస్థితులలో కార్యకర్తలను నెల్లిమర్ల పిలవాల్సి వచ్చిందన్నారు. వచ్చేనెల నుండి గుర్లలో సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

వైఎస్ఆర్ బీమాతో బాధిత కుటుంబానికి రక్ష

ప్రజాశక్తి - నెల్లిమర్ల

వైఎస్ఆర్ బీమా పథకం బాధిత కుటుంబాలకు రక్షణ కల్పిస్తుందని సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు తెలిపారు. సతివాడలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పెందుర్తి సూర్యనారాయణ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం కింద రూ.5లక్షలు మంజూరయ్యాయి. ఈ మంజూరు పత్రాలను గురువారం సర్పంచ్ రెవళ్ళ శ్రీ నివాస రావు, ఎంపిటిసి రెడ్డి సత్య నారాయణ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీమా నగదు రూ.5లక్షలు మృతుని భార్య ఖాతాలో జమ అయ్యాయన్నారు. ఈ కార్యక్రమం, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్‌పై వేధింపులను అరికట్టాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

దళిత వాలంటీర్ పై వేధింపులు అరికట్టాలని ఎస్‌సి, ఎస్‌టి ఐక్య వేదిక నాయకులు కనిగిరి శ్రీనివాసరావు, టొంపల నరసయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. విశాఖ జిల్లా వేపగుంటలో సచివాలయం అడ్మిన్ సెక్రటరీ, దళిత వాలంటీర్ పై గత కొన్ని రోజులుగా శారీరకంగా, మానసికంగా వేధింపులు జరుపుతున్నారని ఆరోపించారు. వాలంటీర్‌ని ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకోమని భయపెడుతున్నారన్నారు. దళిత వాలంటీర్‌ని వేదిస్తున్న అడ్మిన్ పై చర్యలు తీసుకొని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐక్య వేదిక నాయకులు ఎం మురళీ కృష్ణ, దన్నాన గోవింద రావు పాల్గొన్నారు.

కొబ్బరి రైతును ఆదుకోవాలి

ప్రజాశక్తి - పూసపాటిరేగ

కొబ్బరి రైతును ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని గోవిందపురం గ్రామంలో కొబ్బరి రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరికాయకు కనీస ధరలు రాక కొబ్బరి రైతులు నష్టపోతున్నారని కొబ్బరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొబ్బరి కాయలు కొనుగోలుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి ఈనెల 16న ఉదయం 10 గంటలకు రాజమండ్రి, గోకవరం బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ భవనంలో కొబ్బరి రైతుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కొబ్బరి రైతులూ రాష్ట్ర సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు పట్టపు అప్పలకొండ, గోవిందపురం రైతులు, సిఐటియు నాయకులు బి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలో తలపడుతున్న బాలికల జట్టు

వాలీబాల్ పోటీలో పాల్గొన్న బాలురు

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్ పోటీలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం అర్బన్ స్కూల్ గేమ్స్ పోటీలు గురువారం స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. అన్ని పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను ప్రారంభించిన ఎంఇఒ పివి బి రామచంద్ర రాజు మాట్లాడుతూ క్రీడలు మనిషికి ఆరోగ్యాన్ని ఇవ్వడంతో పాటు ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని తెలిపారు. ఎంతో మంది క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నత ఉద్యోగ అవకాశాలు సాధించారని తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్ వి రమణ మాట్లాడుతూ క్రీడలను పాఠశాల స్థాయిలో అమలు చేయడం అంటే మానసిక, శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం, క్రమ శిక్షణ కలిగిన ఉత్తమ పౌరులను తీర్చి దిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చదువు ఎంత ముఖ్యమో మంచి భవిష్యత్ ఏర్పాటుకు క్రీడలు అంతే అవసరం అన్నారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జ్ సంజీవరావు, వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్,తౌడుబాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - వంగర

అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు అన్నారు. మండలంలోని తలగాంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం నెరవేరుస్తుంటే ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, వైసిపి మండల కన్వీనర్ కరణం సుదర్శన రావు, వైస్ ఎంపిపి కిమిడి ఉమామహేశ్వరరావు, బొకేల వెంకట అప్పలనాయుడు, సంకిలి రాధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల ప్రచార బ్రోచర్‌ను అందజేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ఎస్‌టిల సమస్యలపై కమిషన్ చైర్మన్‌కు వినతి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ఎస్‌టిల సమస్యలపై ఎస్‌టి కమిషన్ ఛైర్మన్‌కి ఎరుకుల సంఘం సభ్యులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకర రావు కార్యాలయంలో కాకి నాడలో ఎస్‌టి తెగలకు ఎదురవుతున్న సమస్యల పై జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు రాంబాబు, విజిలెన్స్ కమిటీ సభ్యులు భద్రం విజయనగరంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకర రావు మాట్లాడుతూ ఎస్‌టి తెగల సమస్యలు కమిషన్, సంబంధిత అధికార్ల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

పర్యాటక ఎక్స్‌లెన్స్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం

ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ట్రావెల్ అండ్ టూరిజం ఇండస్ట్రీలోని వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించి ప్రతిభ కనబర్చిన వారికి ఎక్సలెన్సు అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పర్యాటక అండ్ సాంస్కృతిక శాఖాధికారి పి.ఎన్.వి. లక్ష్మీనారాయణ కోరారు. దరఖాస్తు ఫారం, వివరణాత్మక మార్గదర్శకాలను వెబ్ సైట్ www.aptourism.gov.in నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 19 సాయంత్రం 5 గంటల లోపు పోస్టు ద్వారా ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఎ.పి. టూరిజం అథారిటీ, 5వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్, ఆటోనగర్, విజయవాడ. 520007 నకు అందేలా సమర్పించాలని ఒక ప్రకటనలో కోరారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవుతూ మట్టి గణపతులనే పూజించాలని జనసేన నాయకుడు గురాన అయ్యలు పేర్కొన్నారు. స్థానిక జివిఆర్ హోటల్ వద్ద గురువారం స్పార్క్ సొసైటీ ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాల్లో ముఖ్యమైన సిద్ధాంతం పర్యావరణ పరిరక్షణ అని, ప్రజలు బాగుంటేనే సమాజం బాగుంటుందని, సమాజం బాగుండాలంటే ప్రజలందరూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో స్పార్క్ సొసైటీ ప్రతినిధి పద్మనాభం, డి.రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పట్ల వ్యవహరిస్తున్న తీరు సరికాదు

చంద్రబాబు పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని జనసేన నాయకుడు గురాన అయ్యలు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు కు వ్యతిరేకంగా టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు గురువారం జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసిన తీరును జనసేన పార్టీ తరుపున ఖండిస్తున్నామన్నారు.

పార్వతీపురంలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న టిడిపి నాయకులు

కురుపాంలో రిలేనిరాహారదీక్షలు చేస్తున్న టిడిపి నాయకులు

దీక్ష చేస్తున్న టిడిపి నాయకులను లాక్కెళ్తున్న పోలీసులు

ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయి

టిడిపి నాయకుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి పార్వతీపురంరూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంపాలు చేస్తూ ప్రతిపక్ష నేతను అక్రమ కేసుల్లో అరెస్టు చేయడాన్ని జీర్ణించుకోలేని ప్రజలు ప్రభుత్వంపై తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని పార్వతీపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బోనెల విజయచంద్ర అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం టిడిపి పార్వతీపురం నియోజకవర్గం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులతో కలిసి అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వాన్ని నిలువరించేందుకు టిడిపితో జనసేన కలిసి రావడాని తాము స్వాగతిస్తున్నామని, రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ప్రజాస్వామ్యక వాదులంతా కలిసికట్టుగా ఈ ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, ఎఎంసి మాజీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కోరాడ నారాయణరావు, బడే గౌరినాయుడు, టి.వెంకటరావు, కోలా సరిత, మధుసూదనరావు, నాయకులు బార్నాల సీతారామారావు, బోను చంద్రమౌళి, గురజాన చంద్రమౌళి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కురుపాం :** ప్రభుత్వ అవినీతి, అరాచకత్వంపై ప్రశ్నిస్తున్నందుకే ప్రతిపక్ష నేతలపై కక్షతోనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అన్యాయంగా అరెస్టు చేశారని కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి టి.జగదీశ్వరి అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆమె ప్రారంభించారు. ఈ దీక్షలకు సంఘీభావంగా జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు కెవి కొండయ్య, శేఖర్ పాత్రుడు, అక్కేన మధు, పాడి సుధా, పల్ల రాంబాబు, టిడిపి నాయకులు డొంకాడ రామకృష్ణ, కోలా రంజిత్ కుమార్, కిమిడి రామరాజు, రంజిత్ కుమార్ నాయక్, నందివాడ కష్ణబాబు, జనసేన నాయకులు ఎన్. వంశీ, జి. గౌరీ, ఐదు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మక్కువ :** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మండలంలో టిడిపి నాయకులు దీక్షలు చేశారు. మక్కువలో జరిగిన దీక్షలకు నాయకులు మావుడి ప్రసాదరావునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గొల్ల వేణుగోపాలరావు నాయకత్వం వహించగా, ఎ.వెంకంపేటలో మాజీ టిడిపి అధ్యక్షులు పెంట తిరుపతిరావు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు తీళ్ల పోలినాయుడు, చొక్కాపు బుచ్చినాయుడు, చింతల తవిటి నాయుడు, బుడిశెట్టి గౌరీశంకర్, మింది సింహాచలం, వెంపడాపు స్వామినాయుడు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కష్టకాలంలోనూ వేర్వేరుగా దీక్షలు చేయడం మక్కువలో టిడిపి నాయకుల తీరు చూసి పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు: **కొమరాడ:** మండల కేంద్రంలో చేపడుతున్న రిలే దీక్షలు మూడవ రోజు కొనసాగాయి. కార్యక్రమంలో టిడిపి అరుకు పార్లమెంట్ ఎస్‌టిసెల్ ప్రధాన కార్యదర్శి బిడ్డక తమ్మయ్య, మరడాన వెంకటనాయుడు, జి.వెంకటనాయుడు, కేతిరెడ్డి అచ్యుత్ రావు, రాజాను రాము, జనసేన నాయకులు పల్లి శ్రీకాంత్, కశిణ బోయిన చంటి తదితరులు పాల్గొన్నారు. **పాలకొండ రూరల్:** టిడిపి నియోజక వర్గ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం రిలే నిరాహార దీక్షలను కొనసాగించారు. జయకృష్ణకు పాతపట్నం నియోజకవర్గం నాయకులు కలమట సాగర్ సంఘీభావం తెలిపారు. ఈ నిరసనలో పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్ కుమార్, మండల అధ్యక్షుడు గండి రామినాయుడు, కోట దేవా సంగంనాయుడు, కిమిడి కాశీంనాయుడు, వెన్నపు శ్రీనివాసరావు, ఆడపా బాబాజీ నాయుడు, వరహాల నాయుడు పాల్గొన్నారు. **పాలకొండ:** టిడిపిలో ఒక వర్గం గురువారం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద దీక్షా శిబిరం చేపట్టారు. పోలీసులు అనుమతి నిరాకరించడంతో మధ్యలో దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో ఖండాపు వెంకటరమణ, సామంతుల దామోదరరావు, వారాడ సుమంత్‌నాయుడు, గుమ్మిడి సింహాద్రి, పడాల భూదేవి, వావిలపల్లి రమణమూర్తి తదితరులున్నారు.

నేడు రిలే నిరాహారదీక్షలు

గరుగుబిల్లి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ చంద్రబాబుకు తోడుగా మేము సైతం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నామని టిడిపి మండల అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు వెల్లడించారు. ఈ దీక్షల్లో మాజీ మంత్రి శత్రు చర్ల విజయరామరాజు, కురుపాం నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ దీక్షలకు నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్జిలు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

టిడిపి దీక్షలు భగ్నం

సాలూరు : టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా గురువారం టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. పట్టణంలోని బోసు బొమ్మ జంక్షన్‌లో చేపట్టిన దీక్షా శిబిరాన్ని టౌన్ సిఐ సిహెచ్ శ్రీనివాసరావు ఆధ్వర్యాన పోలీసులు భగ్నం చేశారు. నియోజకవర్గ ఇంఛార్జి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్పీ భంజ్ దేవ్ లేకుండానే పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు ఆధ్వర్యాన రిలే దీక్షలకు ప్రయత్నించారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు బి.అశోక్, మండల నాయకులు భాస్కరరావు ఉన్నారు.

బహిరంగ మలవిసర్జన ఉండరాదు

ప్రజాశక్తి - పార్వతీపురం

బహిరంగ మల విసర్జన ఉండరాదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో గురు వారం వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. బహిరంగ మల విసర్జన ఉండరాదని, గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు. దీనివల్ల నీరు, వాతావరణం కలుషితం అవుతుందని, వ్యాధులకు కారణం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రెండో దశ ఐదు లక్షల ఇళ్ల నిర్మాణం, రీ సర్వే, చిరు ధాన్యాల ప్రోత్సాహంపై దృష్టి సారించాలని, జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అందిన వినతులు పరిష్కారం కావాలని, విజయ గాథలు రావాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, డిఆర్ఒ జె.వెంకటరావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి మల్లికార్జున, గృహ నిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రమేష్, జిల్లా పశుసంవర్ధక అధికారి రత్నాకర్, డిపిఒ బలివాడ సత్యనారాయణ, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి- సీతంపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిధి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. శ్యాంబాబు తెలిపారు. ఇంగ్లీష్, జువాలజీ, మ్యాథమెటిక్స్, లైబ్రరీ సైన్స్, ఫిజికల్ డైరెక్టర్, ఖాళీగున్న పోస్టులు భర్తీ చేయడానికి ఈనెల 18 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 21 తేదీన ఇంటర్వ్యూలు ఉంటాయని పీజీలో 55శాతం మార్కులు ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8247792846 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

చిట్టిపూడివలసలో ఫ్యామిలీ డాక్టర్

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని చిట్టిపూడివలసలో గురువారం 104 ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి జ్వర పీడితులు, రోగులు, గర్భిణీలు తదితర రకాల వ్యాధిగ్రస్తులకు వైద్య తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి పవిత్ర, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

16న కొత్త పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి -గరుగుబిల్లి

ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను ఈనెల16న స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎమ్మెల్యే పి.పుష్పశ్రీవాణి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారని ఎంపిపి ఉరిటి రామారావు, ఉమ్మడిజిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు తెలిపారు. కావున ఆరోజున లబ్ధిదారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు విధిగా పెన్షన్ల పంపిణీ హాజరు కావాలని సూచించారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత

గడపగడపకూ ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - సాలూరు

రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు డిప్యూటీ సిఎం రాజన్నదొర చెప్పారు. మండలంలోని పెద బోరబంద పంచాయతీ పరిధిలో గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి జి.రాములమ్మ, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ రెడ్డి పద్మావతి, జెసిఎస్ కన్వీనర్ కె.త్రినాధనాయుడు, ఎఎంసి చైర్‌పర్సన్ దండి అనంతకుమారి, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ కె.మన్మధరావు అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌బికెను ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

23,24 తేదీల్లో ఉత్తరాంధ్ర బైక్‌యాత్ర : సిపిఎం

ప్రజాశక్తి - కురుపాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యాన జిల్లాలో ఈనెల 23,24 తేదీల్లో చేపట్టబోయే బైక్ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్రా అభివృద్ధి, ఈ ప్రాంతంలో ఉపాధికి ఉపయోగపడే విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి మోడీ ప్రభుత్వం పెడితే కార్మిక సంఘాలు, వామపక్షాలు 800 రోజులకు పైగా పోరాడాయి తప్ప ఏ రాజకీయ పార్టీ ముందుకు రాలేదన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మితే ఎంతోమందికి ఉపాధిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటినే ప్రధాన ఎజెండాగా చేస్తూ బైక్ ర్యాలీ చేపడుతున్నట్టు తెలిపారు. ఈ యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం పెదగొత్తిలి, నీలకంఠాపురం, జి.శివడ, రస్తాకుంటుబాయి, మొండెంఖల్, డి.బారామణిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నియోజకవర్గంలో అనేక గిరిజన గ్రామాల్లోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కొన్ని రోడ్లకు శంకుస్థాపనలు జరిగినా పనులు జరగడంలేదని అన్నారు. అలాగే దీర్ఘకాలికంగా ఉన్న ఏనుగుల సమస్యల, పూర్ణపాడు- లాబేసు వంతెన పనులు పూర్తి చేయాలని, జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో వర్షపాతం తక్కువగా ఉండడం వల్ల కరువు ఛాయలు కనిపిస్తున్నాయని అన్నారు.కావున ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు

మార్కెటింగ్‌లో అవగాహన పెంచుకోవాలి : పిఒ

ప్రజాశక్తి- సీతంపేట

వైటిసిలో నిర్వహిస్తున్న వీడీవీకేల సభ్యుల ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మార్కెటింగ్ పై శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకోవాలని ఐటిడిఎ పిఒ కల్పనకుమారి అన్నారు. గురువారం శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వీడీవీకేల అభివృద్ధికి ఐటిడిఎ ద్వారా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ సంధర్భంగా శిక్షణ తీసుకొన్న అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడి రమణ, డిపిఎం నారాయణరావు, శిక్షణ సిబ్బంది, వైటీసీ మేనేజర్ వెంకటరమణ, వెలుగు ఎపిఎంలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆడలి వ్యూ పాయింటును అభివృద్ధి చేస్తాం

ఆడలి వ్యూ పాయింట్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఐటిడిఎ పిఒ కల్పనకుమారి అన్నారు. ఈ సంధర్భంగా ఆడలి వ్యూ పాయింట్ వద్ద నైట్ క్యాంపింగ్ టెంట్స్, భోజన, వసతి సౌకర్యం కల్పించడానికి ఆసక్తి కలిగిన అభ్యర్థులతో వైటిసిలో పిఒ సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడలి వ్యూ పాయింట్‌కు వచ్చే పర్యాటకులకు అవసరయ్యే అన్ని సౌకర్యాలను కల్పించాల్సి ఉంటుందన్నారు. దీని కోసం ఆసక్తి గల అభ్యర్థులతో ఒక సొసైటీగా ఏర్పాటు చేస్తామన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. సొసైటీ ఏర్పాటుకు ఆసక్తి గల అభ్యర్థులు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో ఎపిఒ రోషిరెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెటింగ్‌పై విడివికెలకు అవగాహన కల్పిస్తున్న ఐటిడిఎ పిఒ కల్పనకుమారి

ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - కొమరాడ

మండల కేంద్రంలోని సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు వాలంటీర్లకు జీతాలు చెల్లించాలని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన సచివాలయం వద్ద గురువారం విలేకర్లతో మాట్లాడుతూ జూన్ నెలలో సచివాల సిబ్బందికి వాలంటీర్లకు జీతాలు రాకపోవడానికి కారణం ఏంటో అధికారులు చెప్పాలన్నారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి వివిధ ఆరోపణల మీద వేరే సచివాలయానికి వెళ్ళినప్పటికీ ఇక్కడ ఆ బాధ్యతలో ఇంకో పంచాయతీ కార్యదర్శి అప్పగించకపోవడంతో జీతాలు ఇచ్చేందుకు అవకాశం లేకపోవడం చాలా దారుణమన్నారు. అవినీతి ఆరోపణలు ఉన్న పంచాయతీ కార్యదర్శికి ఉన్నతాధికారుల అండదండలున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లకు జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైతులతో మాట్లాడుతున్న మేనేజర్ షణ్ముఖరాజు

గట్లపై కూరగాయల పెంపకంతో ఆదాయం

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పొలాల గట్లపై కూరగాయల పెంపకంతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.షణ్ముఖరాజు అన్నారు. గురువారం పెదబొండపల్లి, పుట్టూరులో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన ఆయన వరి కాంపౌండ్ బ్లాకులను సందర్శించి మూడు నుంచి ఐదు అడుగులు వెడల్పు ఉన్న వరిగట్లపై శాశ్వత జీవామృత కుండీలను ఏర్పాటు చేసుకొని గట్లు పైన బెండ, చిక్కుడు, కంది, బంతి, బీర, వంగ, అరటి, మునగ, బొప్పాయి, కరివేపాకు వంటి పంటలు సాగు చేయొచ్చన్నారు. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. అలాగే పుట్టూరులో ఎటిఎం మోడల్‌ను కూడా సందర్శించి 365 రోజులు పంట పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వై శ్రీరాములు పాల్గొన్నారు.

పాలకులకు గుణపాఠం చెప్పాలి

ప్రజాశక్తి - బెలగాం

రాష్ట్ర ప్రజల బాగు కోరి, రాష్ట్రాన్ని కాపాడేందుకే టిడిపితో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పొత్తు ప్రకటించారని ఆ పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, అన్నాబత్తుల దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రజలు బాగుండాలని పట్టణంలోని సాయిబాబా గుడిలో జనసేన నాయకులు టిడిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు తీరును నిరసిస్తూ టిడిపి నాయకులు చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు సంఘీభావం తెలుపుతున్నామన్నారు. పాలకులు ప్రజా పాలన సాగించేలా బుద్ధి ప్రసాదించాలని భగవంతున్ని కోరామన్నారు. మంత్రులు, మేయర్లు తదితర నాయకులు వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి ప్రజా సంకేమం, పాలనపై దృష్టి సారించేలా వారికి హితవు పలకాలని పూజలు చేశామన్నారు. అనంతరం పట్టణ మెయిన్ రోడ్ లోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టిన నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జెఎఎస్‌తో ప్రతి కుటుంబానికీ వైద్యం

డిఎంహెచ్ఒ జగన్నాథరావు

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్)తో ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అన్నారు. ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల ఆశా, నోడల్ అధికారులతో గురువారం స్థానిక జిల్లా ఆరోగ్య కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగన్నాథరావు పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసి, దిశా నిర్దేశం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడానికి ప్రజలందరికీ ఇంటి వద్దే వైద్య పరీక్షలు, ఉచిత వైద్య సలహాలు, మందులు అందిస్తామన్నారు. మొదటిదశ ఈ నెల 15 నుంచి ప్రతి ఇంటికి వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు దర్శించి పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తారన్నారు. రెండో విడత ఇంటింటికి ఆరోగ్య సర్వేలో ప్రతీ గ్రామ/వార్డ్ సచివాయంలో ఎఎన్ఎం, ఆశాలు ఒక బృందంగాను, సిహెచ్ఒ, ఆశాలు మరొక బృందంగా ఏర్పడి 15 నుండి ప్రతి ఇంటినీ సర్వే నిర్వహించి ఇంటి వద్ద ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను తనిఖీ చేసి పేర్ల జాబితా తయారు చేస్తారన్నారు. మూడవ దశలో ఈనెల 30 నుండి ప్రారంభం కానున్న వైద్య శిబిరాలను 2 లేదా 3 రోజుల ముందే సంసిద్ధం చేస్తారన్నారు. క్యాంపు తేదీ, సమయం, వైద్య నిపుణుల వివరాలు, ఉచిత పరీక్షలు గురించి చెప్పి ఆయా జాబితాలో ఉన్న రోగులను శిబిరానికి తరలించాలన్నారు. నాల్గవ దశలో తహశీల్దార్లు, ఎంపిడిఒలు, వైద్యాధికారులు బృందంగా ఏర్పడి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తారన్నారు. ఐదో దశలో రోగులకు ఆరోగ్య సేవలు, మందులు పంపిణీ, అవసరమైన వారికి నెట్ వర్క్ ఆసుపత్రలకు రిఫరల్, పర్యవేక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు పక్షోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున ఆరోగ్య కమిటీలతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్యం, అవయవ , రక్త దానం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలను పరిశీలించి సమీక్షించారు. సమావేశంలో జిల్లా ఆర్‌బిఎస్ కె అధికారి డాక్టర్ డి. భాస్కరరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, డిఎల్ఎటిఒ డాక్టర్ శ్యామ్ కుమార్,ఎఫ్ డిపి నోడల్ అధికారి డాక్టర్ వినోద్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్, డిపిహెచ్ఎన్ఒ ఉషారాణి, డిపిఒ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ జగన్నాథరావు

ప్రతి ఇంటికీ వెళ్లాలి

వీరఘట్టం : ప్రతి ఇంటికి వెళ్లాలని మండల ప్రత్యేక అధికారి పి కిరణ్ కుమార్, సిబ్బందిని ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎఎన్ఎం, సచివాలయ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడారు. టోకెన్లు వైద్య తనిఖీలకు వచ్చిన వారికి అందజేయాలన్నారు. అత్యవసర పరిస్థితులయితే అవసరమైన, మెరుగైన వైద్యం కోసం వైద్యుల వద్దకు తరలించాని సూచించారు. సమావేశంలో ఎంపిడిఒ జిజె ప్రసాద్, తహశీల్దార్ సిహెచ్ సత్యనారాయణ, వీరఘట్టం, బిటివాడ పిహెచ్‌సిల వైద్యాధికారులు నితీష్, ప్రదీప్ కుమార్, వైద్య, సచివాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కరపత్రాలను ఆవిష్కరించారు.

ముందస్తు అనుమతి తప్పనిసరి : ఎస్‌పి

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

జిల్లాలోని వినాయక చవితి వేడుకల్లో కీలకమైన పందిళ్లు, మండపాల ఏర్పాటు కోసం సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ముందస్తు అనుమతి తప్పనిసరని ఎస్‌పి విక్రాంత్ పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న వినాయక చవితి వేడుకలు సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. పోలీస్ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాట్లు చేయరాదన్నారు. వీటితో పాటు ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఏవైనా మార్పులుంటే తక్షణమే స్థానిక పోలీస్‌లకు తెలియచేయాలన్నారు. పందిళ్ల, మండపాల వద్ద శబ్దకా లుష్య క్రమబద్ధీకరణ, నియంత్రణ నిబంధనల ప్రకారం స్పీకర్లను ఉపయోగించాలన్నారు. వినాయక పందిళ్ల గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గానీ రోడ్డుపైన ఉండరాదు. ఉత్సవాల్లో బాణా సంచాను ఉపయోగించరాదని, ఊరేగింపు సమయంలో పోలీసుల అనుమతి లేకుండా వేషధారణలు, డిజెలు తదితరాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. **సాలూరు** : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే పట్టణంలో వినాయక చవితి సంబరాలు నిర్వహించుకోవాలని టౌన్ సిఐ సిహెచ్ శ్రీనివాసరావు సూచించారు. గురువారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ, ప్రయివేటు స్థలాల్లో వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేసినట్లయితే సంబంధించిన స్థలం యజమాని అనుమతి విధిగా తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో టౌన్ ఎస్ఐ భాస్కరరావు వున్నారు. **గరుగుబిల్లి:** వినాయక చవితి వేడుకలలో కీలకమైన పందిళ్లు, మండపాలు ఏర్పాటు కోసం పోలీస్ స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని ఎస్ఐ ఎం. రాజేష్ తెలిపారు. రానున్న వినాయక చవితి వేడుకలు సందర్భంగా పాటించాల్సిన నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తెలియజేసారు. **సీతానగరం** : ఈ నెల 18 నుంచి వినాయక చవితి ఉత్సవాలకు పోలీసులు అనుమతులను తప్పక తీసుకోవాలని ఎస్ఐ కె నీలకంఠం అన్నారు. గురువారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాల నిర్వాహకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు.

పోటీ పరీక్షలకు శిక్షణ

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

నిరుద్యోగ యువతకు గ్రూప్ 1,2, ఎస్ఐ, బ్యాంకింగ్, ఆర్ ఆర్ బి, సచివాలయ ఉద్యోగాలు, ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు ఉషా, గున్నేష్ ఫౌండేషన్ శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం, నోబుల్ వార్కర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఇండుపూరు గున్నేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతుల అవగాహన కొరకు ఈనెల 17న ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు నుంచి స్థానిక పట్టణ పోలీసు స్టేషన్ వీధిలో గల శ్రీ వాసవీ ఆర్యవైశ్య ఇండుపూరు వెంకటరావు కళ్యాణ వేదికలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈనెల 17న కళ్యాణ వేదిక వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

జెఎంఎస్‌పై అవగాహన

ప్రజాశక్తి - సీతానగరం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ ఎంఎన్ఎన్ ప్రసాద్ అన్నారు. గురువారం బూర్జ సచివాలయంలో సర్పంచ్, సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ వాలంటీర్లు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మీసేవా కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-పాలకొండ

మండలంలో నవగాం మీసేవా కేంద్రాన్ని డిఎల్‌డిఒ వివి గోపాలకృష్ణ గురు వారం పరిశీలించారు. రికార్డుల నిర్వహణతో పాటు మీ సేవా కేంద్రం అస్తవ్యస్తంగా ఉండడంతో అసంతృప్తి చెందారు. కేంద్రం సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి - కురుపాం

మండలంలోని నీలకంఠాపురానికి చెందిన కొండగొర్రె ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా స్థానిక సర్పంచ్ ఎ.మన్మధరావు గురువారం మృతుడి భార్యకు తక్షణ సహాయం కింద రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ బి.కొండల రావు, వైసిపి నాయకులు ఐ.రామకృష్ణ పాల్గొన్నారు.

తనిఖీల వివరాలు నమోదు చేయాలి

ప్రజాశక్తి - బెలగాం

విద్యార్థుల ఆరోగ్య తనిఖీల వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. స్కూల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జ్యోతీబాయిపూలే బిసి సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన గురువారం వైద్య సిబ్బందితో కలిసి సందర్శించారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితిని తెలుసుకునే అంశాలకు సంబంధించి ప్రశ్నలు అడిగారు. విద్యార్థులకు ఇటీవల చేపట్టిన హిమోగ్లోబిన్ రక్త పరీక్షల నమోదు వివరాలను రికార్డుల్లో పరిశీలించి, వారికి వేస్తున్న ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వివరాలు ఆన్లైన్ నమోదును పరిశీలించారు. రక్త హీనత ఉన్న గుర్తించిన విద్యార్థులకు ఏ విధంగా మాత్రలు వేస్తున్నారు, వారి పర్యవేక్షణ ఏవిధంగా ఉందని సిబ్బందిని అడిగారు. అలాగే విద్యార్థుల్లో ఎవరికైనా ఆయాసం, కండరాల నొప్పులు, ఆకలి మందగించడం, దృష్టి సమస్యలు, జ్వరం,చర్మ వ్యాధులు తదితర ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. చిన్నపాటి అనారోగ్య సమస్యలున్న విద్యార్థులకు ఆరోగ్య పరిశీలన చేసి తగు చికిత్స సూచనలు చేశారు. విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన పాఠశాల వంటగదిని పరిశీలించి, అక్కడ సిబ్బందితో మాట్లాడారు. ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, చేతులు తరచూగా శుభ్ర పర్చుకో వాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యాల య డెమో యోగీశ్వ రరెడ్డి, హాస్టల్ స్టాఫ్ నర్స్ సిహెచ్ గౌతమి, వైద్య సిబ్బంది జయగౌడ్, సావిత్రి, ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జగన్మోహన్‌రావు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

ఆర్థిక అక్షరాస్యతపై మహిళా సంఘ సభ్యులకు అవగాహనను మండలంలోని రావికోనలో వైయస్సార్ క్రాంతి పథకం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్‌డిఎం జెఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు బ్యాంక్ ద్వారా పొందిన రుణాలు సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వ కర్మ పథకానికి అర్హత ఉన్న వారంతా వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే రిజర్వ్ బ్యాంక్ వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పిఎంఎస్‌బివై, జెజెవై ఇన్సూరెన్స్‌ను అర్హత ఉన్న వారంతా చేయించుకోవాలని సూచించారు. అలాగే సభ్యులకు బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీ మొబైల్‌కు ఒటిపి వస్తుంది చెప్పండి అని ఎవరైనా ఫోన్ చేసినా నమ్మొద్దని తెలిపారు. ప్రభుత్వం వారి ఆదేశాలతో చిరు వ్యాపారులకు జగనన్న తోడు రుణాలు మంజూరు చేస్తామన్నారు.

బ్యాంక్ వారి సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎపిఎం పి.సురేష్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీలే కాకుండా మహిళా సంఘ సభ్యులకు వైఎస్ఆర్ క్రాంతి పథం ద్వారా అనేక రకాల రుణాలు శ్రీనిధి, సిఐఎఫ్, ఉన్నతి, టిఎస్‌పి, రుణాలు అందిస్తున్నామని వీటిని సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిసిలు, విఒఎలు పాల్గొన్నారు.

పర్యాటకంపై వీడియో పోటీలు

ప్రజాశక్తి - పార్వతీపురం

ఈనెల 27న జరగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పౌరులకు రాష్ట్ర పర్యాటకంపై వీడియో పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా టూరిజం అధికారి ఎన్. నారాయణ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ (ఎపిటిఎ), ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిటిడిసి) నిర్వహిస్తున్న వీడియో పోటీల అవకాశాన్ని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పోటీలో పాల్గొనే వారు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన వారై ఉండాలని అన్నారు. పాల్గొనేవారు వీడియోలను అధికారిక పోటీ పోర్టల్, వెబ్‌సైట్ లింక్ ద్వారా అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. వీడియో సమర్పణలు, అదనపు సమాచారం కోసం https://aptourism.ap.gov.in/apworldtourismday/#/Register వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈనెల 25న సాయంత్రం 5 గంటల్లోపు వీడియోలను సమర్పించాలని, ఆలస్యమైన సమర్పణలు పరిగణించబడవని పేర్కొన్నారు.

భవిష్యత్తులో నిరసన దీక్షలు

ప్రజాశక్తి - పాచిపెంట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలు చేపడతామని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్ట్ నాయకులు కె.దాలమ్మ, ఎన్.బంగారమ్మ, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు అన్నారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రాట్యుటీ, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం అంగన్వాడీలకు అందించి అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణా ప్రభుత్వం మాదిరిగా వేతనాలు చెల్లించి మాట నిలబెట్టుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తుందని, కనీస వేతనాలు అమలు చేయడంలో అంగన్వాడీలకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడంలేదన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

ప్రజాశక్తి - కురుపాం

వైసిపి ప్రభుత్వంలోనే అర్హులందరికీ పింఛను అందుతుందని వైస్ ఎంపిపి బి.అన్నాజీరావు అన్నారు. మండలంలోని నీలకంఠాపురం సచివాలయం వద్ద గురువారం కొత్తగా మంజూరైన పెన్షన్లు పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వృద్ధ, వికలాంగ, వితంతువులకు నేరుగా పెన్షన్ మంజూరు ఇటువంటి ప్రలోభాలకు తావు లేకుండా ఒక్క వైసిపి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్నారు. మొండెంఖల్ సచివాలయంలో సర్పంచ్ ఐ.గౌరీశంకర్ కొత్తగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ రావాలంటే ఎన్నో తిప్పలు పడేవారని, కానీ ఇప్పుడు నేరుగా వాలంటీరు వచ్చి అర్హులకు పెన్షన్ అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.మన్మధరావు, ఎంపిటిసి జి.విద్యా రాణి, వైసిపి నాయకులు ఐ.రామకృష్ణ, సత్తిబాబు, బిడ్డిక అనంత్, వెల్ఫేర్ అసిస్టెంట్లు బి. ఆనంద్ బి కొండలరావు పాల్గొన్నారు.

పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపిపి అన్నాజీరావు

ఇఒపిఆర్‌డిగా నాయుడు

ప్రజాశక్తి - వీరఘట్టం

మండల ఇఒపిఆర్‌డిగా టిఆర్ఎం నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలంలోని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌లో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వి.రామచంద్రరావు స్థానిక మేజర్ పంచాయతీ ఇఒగా కొనసాగనున్నారు.

నేడు ఎన్‌వైకెలో వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-విజయనగరంకోట

యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ శ్రీకాకుళం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భారత పార్లమెంటు భవనంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనే యువతను ఎంపిక చేసే ప్రక్రియను నెహ్రూ యువ కేంద్రం చేపట్టిందని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి కె.వెంకట్ ఉజ్వల్ తెలిపారు. విజయనగరం జిల్లా క్షేత్ర స్థాయి ఎంపికను సెప్టెంబరు 15న ఆన్‌లైన్‌లో ఉదయం 11 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచంలో గాంధీజీ ఆలోచనలు – విశ్వవ్యాప్తంగా దాని ప్రభావం అనే అంశంపై యువతకు జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలను 16వ తేదీన ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. పోటీలో పాల్గొనే యువత వయసు కనీసం 18 ఏళ్ల నిండి 29 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన యువతీయువకులు మాత్రమే ఈ పోటీలో పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. యువత తమ ప్రసంగాలను హిందీ లేదా ఇంగ్లీష్ భాషలో మాత్రమే చెప్పాలని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభచూపించిన యువత రాష్ట్ర స్థాయికి అక్కడ నుంచి జాతీయస్థాయికి ఎంపిక అవుతారని వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన యువత అక్టోబరు 2న పార్లమెంటు భవనంలో జరిగే గాంధీ జయంతోత్సవంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలు ఆన్లైన్ లింక్ కోసం 7036485273 08922-274471 చరవాణి నెంబరుకు లేదా dyc.vizianagaram@gmail.com మెయిల్ ఐడి కి సంప్రదించాలని వెంకట్ ఉజ్వల్ విజ్ఞప్తి చేశారు.

జిల్లా అండర్-14 హాకీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అండర్ 14 స్కూల్ గేమ్స్ హాకీ బాల బాలికలు జట్టు ఎంపిక ప్రక్రియను గురువారం స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో చేపట్టారు. హాకీ క్రీడాకారులకు స్కిల్ టెస్ట్ నిర్వహించారు. స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్ వి రమణ, ఎంఇఒ పివిబి రామచంద్ర రాజు హాకీ స్టిక్ తో పోటీలను ప్రారంభించారు. బాలికల విభాగంలో 14 మంది,బాలుర విభాగంలో 14 మంది, ఇరు జట్లు నలుగురు చొప్పున స్టాండ్ బై కింద అదనంగా క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపిక ప్రక్రియ వ్యాయామ ఉపాధ్యాయులు పి.రమేష్, వై. సూర్యా రావు, వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ చేపట్టారు.

హాకీ ఆడుతున్న క్రీడాకారులు

దొంగల హల్‌చల్

ఆందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-జామి

మండలంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. కొద్ది రోజులుగా ఏదొక చోట దొంగలు తిరుగుతున్నారని, ఇళ్లలో పడ్డారని ప్రజలు చెబుతున్నారు. ఇందులో కొన్ని పోలీసుల వరకు చేరినా, అత్యధిక ఘటనలు బయటకు రావడం లేదు. తాజాగా జామి మండల కేంద్రంలో మాధవరాయమెట్ట వద్ద దొంగలు హడావుడి చేసినట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జామి బస్టాండ్ సమీపాన ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం పరిసర ప్రాంతాల్లో దొంగలు బీభత్సం సృష్టించారు. అప్పట్లో స్క్రాబ్ దుకాణాల్లో ఐరెన్ చోరీకి పాల్పడినట్లు తెలిసింది. పోయిన వస్తువులు చిన్నవి కావడంతో జనం కూడా పట్టించుకోలేదు. అంతే కాదు, ఇప్పటికే జామి యల్లారమ్మ ఆలయంలో, భీమసింగి పంచాయతీల్లో దొంగతనాలు చోటుచేసుకున్నాయి. ఇలా రోజురోజుకీ దొంగల బెడద పెరగడంతో జనాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాస్తవానికి జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా వేలాది మంది కార్మికులు బీహార్, జార్ఖండ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున పనులకు వస్తున్నారు. మరోవైపు ఉపాధి కరువై, యువత రోడ్లపై తిరుగుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో పోలీసులు రాత్రి గస్తీలు పెంచాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులు అప్రమత్తం కావడంతోపాటు ప్రధాన రహదారిపై సిసి కెమెరాలు వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-బొబ్బిలి

మున్సిపాలిటీలో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ అన్నారు. పట్టణంలో ఆరో వార్డులో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో రోడ్లు, కాలువల నిర్మాణానికి, తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో సమస్యలను కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు వివరించారు. ఆయనతో మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, డిఇ రవికుమార్, తదితరులు ఉన్నారు.

ఆత్మహత్యల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కొత్తవలస

అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవంలో భాగంగా బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు మౌనిక తేజస్విని మాట్లాడుతూ జీవనశైలిలో శరీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో.. మానసిక ఆరోగ్యమూ అంతే కీలకమని తెలిపారు. ఇటీవల కాలంలో విద్యాసంస్థల్లో విద్యార్థులు చదువులో ఒత్తిడిని తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలు వల్ల, మానసికంగా దగ్గరైన వారు దూరమైనప్పుడు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ఏమైనా సమస్య ఉంటే, స్నేహితులతో గాని, కుటుంబ సభ్యులతో గాని పంచుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ జయశ్రీ, సిబ్బంది సిహెచ్.రాజు, ఎం.సంతోష్, పి.మంగమ్మ, దీప పాల్గొన్నారు.